క్లుప్తంగా

ఎమ్మెల్యే నాని ఈస్టర్ శుభాకాంక్షలు



గుడివాడ టౌన్: పునరుత్థానుడైన ఏసుక్రీస్తు కృపాకాపుదల నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్లు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిలువ మరణాన్ని జయించి మృత్యుంజయునిగా సమాధి నుంచి తిరిగి లేచిన దైవకుమారుని చల్లని దీవెనలు నియోజక వర్గ ప్రజలందరిపై ఉండాలని ఆయన ఈస్టర్ పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

'వ్యాక్సినేషన్' పరిశీలన



పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు, చాగంటిపాడు అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని డాక్టర్ సుందర్ కుమార్ పర్యవేక్షించారు. అన్ని రకాల వ్యాక్సిన్‌లు ఎంసీపీ కార్డ్స్, అత్యవసర మందులను తనిఖీ చేశారు. కేంద్రాల పరిధిలో గర్భిణులు, రక్త హీనత కలిగినవారి జాబితా సేకరించారు. ఐఎఫ్ఏ మాత్రలు సక్రమంగా పంపిణీ, స్టాక్ వివరాలను సేకరించారు. కమిషనర్ నిర్దేశించిన ఫార్మెట్లలో ఉన్నతాధికారులకు పంపారు. ఎంపీహెచ్ఈవో ఎం.మాణిక్యం పాల్గొన్నారు.

దుస్తుల బహూకరణ



గుడివాడ టౌన్: గుడివాడ నియోజకవర్గంలోని ముస్లింలకు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్ని వేళలా అండగా ఉంటారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. శనివారం పట్టణంలోని కార్మికనగర్, ఇందిరా నగర్ కాలనీలలోని మసీదులలో ఖాజాలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు చేస్తారని దీక్ష విరామం అనంతరం సాయంత్రం ఇఫ్తార్‌లో భాగంగా మసీదుల్లో గంజి ఏర్పాటుకు అయ్యే ఖర్చును ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఏర్పాటు చేస్తారని తెలిపారు. అనంతరం రంజాన్ మాసంలో మసీదుల్లో ఖురాన్ చదివే ఖాజాలకు నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ బాజీ, రాయల్‌వలి, ఎస్ఎం అలి, అమీర్ భాషా, జమీర్, నూర్, సిద్దిక్ భాషా, తాజుద్దీన్, తెహర్ భాషా, హబీబ్, షేక్ ఫరీద్ బాబా, ఫిరోజ్, సాదిక్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కారణ జన్ముడు

టీడీ జనార్దన్



నిమ్మకూరు(పామర్రు): కారణ జన్ముడైన ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవాలను 13న నిమ్మకూరులో ఏర్పాటు చేయటం ప్రశంసనీయమని సావనీర్ అండ్ వైబ్ సైట్ కమిటీ అధ్యక్షుడు టీడీ జనార్దన్ అన్నారు. పామర్రు మండలంలోని నిమ్మకూరులో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో జనార్దన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ రంగంలో, రాజకీయ రంగంలో చేసిన కృషిని, జీవిత విశేషాలను సేకరించి వెబ్ సైట్‌లో ఉంచుతామన్నారు. ఉత్సవాల సందర్భంగా రెండు పుస్తకాలను ఈనెల 29న విజయవాడలో ఆవిష్కరిస్తామన్నారు. తొలుత గ్రామంలోని ఎన్టీఆర్ దంపతుల కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

13న శత జయంతి ఉత్సవాలు..

టీడీపీ అధినేత చంద్రబాబు జిల్లా పర్యటలో భాగంగా ఈనెల 12న రాత్రి నిమ్మకూరు వస్తారని, నందమూరి హరికృష్ణ మామ కుదరవల్లి సుబ్రమణ్య సోమశేఖరరావు (షావుకారు) ప్రాంగణంలో తన ప్రత్యేక వాహనంలో బస చేస్తారని అన్నారు. 13న గ్రామంలో జరిగే ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా గ్రామస్తులతో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని పలువురి సన్మానిస్తారని, ఆ తరువాత గుడివాడకు వెళతారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాట్రగడ్డ ప్రసాద్, వినాయకరావు, సతీష్, రామ్మోహన్, రాంబాబు, విక్రమ్, అట్లూరి నారాయణరావు, టీడీపీ నేతలు వర్ల రామయ్య, వర్ల కుమార్ రాజా, కుదరవల్లి ప్రవీణ్, వల్లూరుపల్లి గణేష్; పామర్తి విజయశేఖర్, జీ లక్ష్మీదాసు తదితరులు పాల్గొన్నారు.

రాములోరి ఊరేగింపు



కైకలూరు: శ్రీరామనవమి ఉత్సవాలను ముగింపు సందర్భంగా స్థానిక కాపులవీధిలోని సీతారామస్వామి వార్లను కై కలూరు పురవీధుల్లో శనివారం తీన్‌మార్ డప్పులు, మేళతాళాలతో ఊరేగించారు. వందలాది మంది భక్తులు సీతారాములను దర్శించుకున్నారు.

జగనన్నతోనే సుస్థిర పాలన

- ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ
- కొనసాగుతున్న 'జగనన్నే మా భవిష్యత్తు'
- ఇంటింటికీ తిరుగుతున్న నాయకులు
- ప్రజల నుంచి విశేష స్పందన



పెంచికలమర్రులో పాల్గొన్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ నాయకులు

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందని, ప్రజలు సొంత బిడ్డగా భావించి ఆశీర్వదిస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. నియోజకవర్గంలో రెండో రోజు శనివారం 'జగనన్నే మా భవిష్యత్తు', 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. కైకలూరు మండలం పెంచికలమర్రులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఇరువురు మాట్లాడుతూ ఈనెల 20 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమీప ఇళ్లకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు వెళ్లి టీడీపీ సర్కార్‌కు వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి పాలనలో ఉన్న తేడాను ప్రజలకు వివరించారు. గోడపై జగన్ స్టిక్కర్లను అతికించారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ జయమంగళ కాసులు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు భట్రాజు శివాజీ, ముంగర నరసింహారావు, ఎంపీటీసీ సభ్యుడు సాధు కొండయ్య, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

మండవల్లిలో..

అయ్యవారిరుద్రవరంలో జగన్ననే మా భవిషత్తు కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్ పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ గృహసారథులు, వలంటీర్లు వెళ్లి పథకాలపై ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గా ప్రసాద్, సర్పంచ్ బోనం శేషగిరిరావు, సచివాలయ కన్వీనర్లు శ్రీకృష్ణయాదవ్, బుర్ల భోగేశ్వరరావు, బోనం మాధవి, నాయకులు ముంగర మల్లికార్జునరావు, బొమ్మనబోయిన గోకర్ణ యాదవ్, బండి పద్దయ్య పాల్గొన్నారు. కానుకొల్లులో ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అప్పాపురంలోలో సర్పంచ్ బుర్ల భోగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

ముదినేపల్లిలో..

బొమ్మినంపాడు సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టరు గంటా సంధ్య, మండల కన్వీనర్ మోట్రు ఏసుబాబు, నాయకులు కరేటి గోవిందరాజులు, సచివాలయ కన్వీనర్లు పల్లికొండ రజని, సమ్మెట రామలక్ష్మణరాజు, నాయకులు దాసరి చిరంజీవి, యర్రా శ్రీను, పాల్గొన్నారు.

కలిదిండి మండలంలో...

తాడినాడలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు సాగి చిన్నబ్బాయిరాజు, సచివాలయ కన్వీనర్లు మంతెన మణికంఠ, చిప్పల మధుబాబు, చిన తాడినాడ సర్పంచ్ గండికోట ఏసుబాబు, పెన్మత్స ఏడుకొండలురాజు, అల్లూరి సూర్యనారాయణ రాజు, అల్లూరి నరేష్ వర్మ, పెన్మత్స నాగరాజు, సాగి సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: ప్రజలంతా జగనన్న వెంటే ఉన్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవికుమార్ అన్నారు. విన్నకోటలో ఇంటింటికీ 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని శనివారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. వలంటీర్లు, గృహ సారథులు, ఇన్‌చార్జులతో ఇంటింటికీ పర్యటించి జగన్ హయాంలో పేద కుటుంబాల వారికి జరిగిన మేలును అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ జగన్ స్టిక్కర్లను అంటించుకునేందుకు గ్రామస్తులు ముందు కొచ్చారు.



విన్నకోటలో స్టిక్కర్లు అంటిస్తున్న రవికుమార్, నాయకులు



పర్నాసలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నాయకులు

పామర్రు: గ్రామంలోని 17వ వార్డులోని ముస్లిం కాలనీలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పరిపాలన-సంక్షేమపథకాలపై ప్రజా మద్దతు పుస్తకం ద్వారా ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. పలు ఇళ్లకు స్వయంగా స్టిక్కర్లు అంటించారు. గత టీడీపీ ప్రభుత్వానికి ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి తేడా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, మండల రైతు సలహా మండలి అధ్యక్షులు ఆరుమళ్ల శ్రీనాద్‌రెడ్డి, కృష్ణా మిల్క్ యూనియన్ ట్రస్టు బోర్డు సభ్యులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, స్థానిక పార్టీనాయకులు పులి సురేష్‌కుమార్, బి.మాదవరెడ్డి, హుస్సేన్ కాలిక్, వజీర్, ఫిరోజ్, ఆసీఫ్, ఆరీఫ్, ముహమ్మత్ యూనస్ గృహ సారథులు ఆరుమళ్ల రాఘవరెడ్డి, అబ్దుల్ బాజానీ, వార్డు మెంబరు ఆరేపల్లి శ్రీహరి, వలంటీర్లు తలారి వాణి, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సాధ్యమవుతుందని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. మండలంలోని పర్నాస, కల్వపూడి ఆగ్రహారం గ్రామాల్లో నిర్వహించిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌లతో కలసి ఇంటింటికీ తిరిగి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. స్టిక్కర్లను అతికించారు. ఎంపీపీ మాట్లాడుతూ పథకాలను రూపొందించి సమర్థవంతంగా అమలు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో సైతం ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి గెలిస్తేనే రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉంటుందని వివరించారు. జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడుతూ వలంటీర్లు, గృహ సారథులు ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గొర్రె పాండురంగారావు, చిన్ని సత్యదుర్గాప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏలేటి ఆంజనేయులు (ఆగస్టిన్), పర్నాస సర్పంచ్ రాజేష్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. రామనపూడి, లింగవరం, శేరీవేల్పూరు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. వారి అంగీకారంతో సంక్షేమ పథకాల స్టిక్కర్లను అంటించారు.

మండవల్లి: మండలంలోని సింగనపూడిలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశం వివరించి జగనన్నకు మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము), మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, జిల్లా వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, వైస్ ఎంపీపీ అగస్తీ ఆదివిష్ణు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బి వరప్రసాద్, బి గోకర్ణయాదవ్, చేబోయిన వీర్రాజు, గుడివాడ తమ్ముస్వామి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలి



సంఘర్షణపురంలో కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, నేతలు

ముదినేపల్లి రూరల్: పేదల సంక్షేమం కోసం పలు పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను ప్రజలంతా మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ కోరారు. సంఘర్షణపురంలో 'జగనన్నే మా భవిష్యత్తు', 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీతో పాటు వైఎస్సార్ సీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి టీడీపీ పాలనకు ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాలు వివరించారు. మరిన్ని పథకాలు అమలయ్యేందుకు, పేదలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న బాధ్యతలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. ఎంపీటీసీ సభ్యుడు వీరమల్లు కొండలరావు, సొసైటీ అధ్యక్షుడు ముత్యాల రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నేతలు అనగాని రాంబాబు, రాచూరి కుమార్, మరాటి జోజి, స్థానిక నేతలు, గృహసారథులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనపై వెల్లివిరుస్తున్న ఆనందం

- ఎమ్మెల్యే డీఎన్నార్
- శివారు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

మండవల్లి: సంక్షేమ పాలనలో ప్రజల ఆనందం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. మండలంలోని ఉనికిలి శివారు గ్రామాలు సింగనపూడి, నాగభూషణపురం, గురివెల్లిపేటలో సర్పంచ్ బొమ్మనబోయిన కనక దుర్గ, ఎంపీటీసీ సభ్యులు మీసాల సాయి దుర్గా భవాని ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. డీఎన్నార్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, వైస్ ఎంపీపీ అగస్తీ ఆదివిష్ణు, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు చేబోయిన వీర్రాజు, కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షుడు బొమ్మనబోయిన ప్రసాద్, బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, మాజీ ఎంపీపీ ముంగర గోపాలకృష్ణ, బలే నాగరాజు, తహసీల్దార్ పి సతీష్, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్డీ ఎస్‌వీ రాధిక తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



నాయకులను సత్కరిస్తున్న అభిమానులు

గుడివాడ టౌన్(నందివాడ): పొందిన పదవులకు వన్నె తేవాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొండపల్లి చంద్రశేఖరరెడ్డి అన్నారు. నందివాడలోని కొండపల్లి కన్వెన్షన్‌లో శనివారం నూతనంగా పార్టీ పదవులు పొందిన నాయకులను సత్కరించారు. వైఎస్సార్ సీపీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ మలిరెడ్డి రవి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా మెరుగుమాల కాళీ, సచివాలయాల కన్వీనర్‌గా దేశిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, క్రిస్టియన్ సెల్ నందివాడ మండల అధ్యక్షుడు ఇమ్మానుయేల్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మోహనరెడ్డి పరిపాలన ప్రజల్లో ఎంతో నమ్మకాన్ని పెంచుతుందన్నారు. దానికి అనుగుణంగా నాయకులు ప్రజలకు మరింత సేవలు చేస్తూ పార్టీ బలోపేతానికి కృషిచెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి పార్టీ నాయకులు మండలి హనుమంతరావు, ఎంపీ నారాయణరెడ్డి, గూడపాటి వెంకటేశ్వరరావు, మలిరెడ్డి కృష్ణారెడ్డి, కందుల నాగరాజు, తోట నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రన్ ఫర్ జీసస్



రన్ ఫర్ జీసస్ నిర్వహిస్తున్న క్రైస్తవులు



పునరుత్థాన ర్యాలీ

గుడివాడ టౌన్: ఏసుక్రీస్తు శిలువ మరణానంతరం మూడో రోజున మరణాన్ని జయించి సమాధి నుంచి పునరుత్థానం స్మరించుకుంటూ పట్టణంలోని అన్ని క్రైస్తవ సంఘాలు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం ఉదయం నిర్వహించారు. స్థానిక నాగవరప్పాడు రివైవల్ పెంతికోస్తు చర్చ్ నుంచి బయలుదేరిన ఈ రన్ ఏలూరు రోడ్, నెహ్రూచౌక్, మార్కెట్ సెంటర్, బస్టాండ్, కోతిబొమ్మ సెంటర్ మీదుగా పామర్రు రోడ్‌లోని హోలీక్రాస్ చర్చ్ వరకు విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో బిషప్ అప్పికట్ల జాషువా, పలు సంఘాల పాస్టర్‌లు సజ్జా బర్నబాస్, విక్టర్ పాల్, కమల సుధాకర్, జీపీ శేఖర్, లూయిస్ రాజ్, చంటి, ఎలైజా, యెహెజ్కేల్, ఎలీషా, ఎం.సువర్ణబాబు, జి.శ్యాంబాబు, పి. కరుణకుమార్ పలువురు క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

కైకలూరు: ప్రభు ఏసు పునరత్థాన దినోత్సవాన్ని పురష్కరించుకుని రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం కైకలూరు నియోజకవర్గ క్రైస్తవులు, ఫాస్టర్ ఆధ్వర్యంలో జాన్‌పేట సీబీసీఎన్‌సీ చర్చి నుంచి ఏలూరు రోడ్డు వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. ప్రభువు భక్తులు ఏసును ప్రార్థిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఎస్కోలు ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో తాలూకా సెంటర్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమలో యోహాను, జాషువా జ్యోతి, టి.అబ్రహం, గోట్రూ పాట్రిక్‌పాల్, కె.రాబర్ట్, సీహెచ్.ఆనంద్, బెంజిమెన్, మన్నా చర్చి సేవకులు పాల్గొన్నారు.

68 మంది రోగులకు వైద్య సేవలు

కాజ(మొవ్వ): మండలంలోని నిడుమోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాజ–1 సచివాలయ పరిధిలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌లో శనివారం 104 వైద్య శిబిరం నిర్వహించారు. 68 మందికి రోగులకు వైద్య సేవలు అందించారు. డాక్టర్ ఏ సాయి కిరణ్ (నిడుమోలు), ఎంఎల్‌హెచ్ పీజీ జ్యోత్స్న(కాజ), డేటా ఎంట్రీ ఆపరేటర్ కై ల కోమలి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. రోగులకు బీపీ, షుగర్, ఇతర పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు.

డ్రెయిన్‌పై వంతెన నిర్మించాలి

ముదినేపల్లి రూరల్: ఇతర గ్రామాలకు వెళ్లేందుకు అవకాశం లేక అవస్థలు పడుతున్న ప్రజల కోసం వెంటనే డ్రెయిన్‌పై వంతెన నిర్మించాలని మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాభక్షు వైఎస్సార్ సీపీ నాయకుడు బేతపూడి వెంకటరమణ కోరారు. ముదినేపల్లిలో శనివారం ఆయన మాట్లాడుతూ నాలుగు గ్రామాలకు అనువుగా ఉన్న మండలంలోని అన్నవరం డ్రెయిన్‌పై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరి ఇటీవల కూలిపోయిందన్నారు. దీనితో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని చెప్పారు. సంబంధిత అధికారులు స్పందించి వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని కోరారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ముదినేపల్లి రూరల్: పెదపాలపర్రులో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామానికి చెందిన చల్లగుల్ల నాగమల్లేశ్వరరావు దంపతుల జ్ఞాపకార్థం హైదరాబాద్‌కు చెందిన మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కంటిపరీక్షలతో పాటు దంత, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్ వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు.

ప్రయాణికుడిని బెదిరించిన కేసులో నిందితుల అరెస్ట్



సీఐ తులసీధర్ అదుపులో నిందితులు

గుడివాడ రూరల్: బస్సులో ప్రయాణీకుడిని బెదిరించి నగదు లాక్కెళ్లిన కేసులో ముగ్గురు వ్యక్తులను గుడివాడ టూటౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ బి.తులసీధర్ వివరాలు వెల్లడించారు. మొవ్వ నుంచి పీఠాపురం వెళ్తున్న రవితేజ అనే యువకుడు గుడివాడ బస్టాండ్‌కు ఈనెల 6వ తేదీ రాత్రి వచ్చాడు. అక్కడే ఉన్న పాత నేరస్తులు కూరాడ రామ్‌ప్రసాద్, మామిళ్ల రాజు, సమ్మెట అప్పారావు అనే వ్యక్తులు రవితేజను భయభ్రాంతులకు గురిచేశారు. అతని వద్ద రూ.700 నగదు లాక్కుని పరారయ్యారు. ఈ విషయమై రవితేజ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీఐ తులసీధర్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేశారు. ఈ మేరకు వారిని కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో ప్రయాణీకులకు భయభ్రాంతులకు గురి చేసి ఆకతాయి చేష్టలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ



ప్రోత్సాహకాలను అందిస్తున్న కిరణ్ కుమార్

పెదముత్తేవి (మొవ్వ): విజయవాడ ఎనికేపాడులోని ఓ హోటల్‌లో ఎస్‌సీఈఆర్‌టీ, ఎస్‌ఎస్‌ఏ, మరో 8 ఎన్‌జీవో సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గత నెల 28న నిర్వహించిన వ్యవస్థాపక మనఃస్తత్వ అభివృద్ధి రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో పెదముత్తేవి శ్రీలక్ష్మీపతి స్వామి సంస్కృతోన్నత విద్యాలయం విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. పర్యావరణ హిత పెన్నులు అనే అంశాన్ని విద్యార్థులు ప్రదర్శించగా శనివారం నిర్వాహకుల్లో ఒకరైన ఈఎండీసీ మేనేజర్ కిరణ్ కుమార్ పెదముత్తేవిలోని పాఠశాలకు వచ్చి ప్రోత్సాహక బహుమతిని, నగదుని హెచ్ఎం కే మాధవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంబీఎల్ఎం సీతారాం గురుజీ, విద్యా కమిటీ చైర్మన్ ముత్తేవి గౌర కృష్ణ, సైన్స్ ఉపాధ్యాయులు కే రాణి తదితరులు పాల్గొన్నారు.


వాహనాల తనిఖీ



మండవల్లి: మండవల్లిలో ఎస్ఐ టి.రామకృష్ణ శనివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహన ధ్రువపత్రాలను తనిఖీ చేసి వాహనదారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక లోడుతో ప్రయాణించరాదన్నారు. లైసెన్స్‌లు, రికార్డులు సక్రమంగా ఉండాలన్నారు. అధిక లోడుతో ప్రయాణిస్తున్న వాహనదారులకు జరిమానా విధించారు. నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు వృద్ధుల వైద్య గృహం ప్రారంభం



ప్రారంభానికి సిద్ధంగా భవనం

గుడివాడ టౌన్: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెర్యాటిక్ వార్డు (వృద్ధుల వైద్య గృహం) ప్రారంభోత్సవం ఆదివారం నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రామానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి వెంకటేశ్వరరావు పాల్గొని ప్రారంభించనున్నారు. పట్టణంలో ఈ విభాగాన్ని ఏర్పాటు చేయడంలో బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చూపిన చొరవ అభినందనీయమని స్థానికులు అంటున్నారు. సుమారు రూ.80 లక్షలతో నిర్మించిన ఈ భవనంలో 10 బెడ్‌లు ఉంటాయని, 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, కదలలేక అనారోగ్యంతో బాధపడే వారికి వ్యాధి నయం అయ్యే వరకు ఇక్కడే చికిత్స అందిస్తారు. వారికి కావలసిన భోజనంతో పాటు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఈ విభాగంలో ప్రత్యేక డాక్టర్ సేవలందిస్తారు. వృద్ధుల వైద్య గృహం వల్ల ఎంతోమందికి మేలు జరుగుతుందని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంపీ నారాయణరెడ్డి తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి.